# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన.                                                                 తేదీ.21.05.2025.

## 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఈ చలాన్ కార్యాలయం

నగరంలో వాహనదారులకు పెండింగ్ చలాన్ లను చెల్లించు కార్యాలయం ఇప్పటి వరకు సూర్యారవు పేట పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించేవారు. వాహనధారులకు/ ప్రజలకు పోలీస్ సేవలను చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు ఈ చలాన్ కార్యాలయాన్ని ఆదునీకరించి సూర్యారవు పేట పోలీస్ స్టేషన్ ఆవరణ నుండి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న వ్యాస్ కాంప్లెక్స్ లో మూడవ ఫ్లోర్ లోనికి మార్చడం జరిగింది. ఈ కార్యాలయ సేవలు ఈ రోజు నుండి అందుబాటులో ఉంటుంది.

వాహనధారులు/ ప్రజలు మీ వాహనాల ఈ చాలాన్లను చెల్లించడానికి వ్యాస్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఈ చలాన్ కార్యాలయ సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటారు.

వాహనధారులు/ ప్రజలు మీ వాహనాల పెండింగ్ చలానాలను త్వరితగతిన చెల్లించి, అందరూ మోటారు వాహన చట్ట నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని తెలియజేసారు.

★★★